

జిమ్‌ను పరిశీలిస్తున్న నాక్ బృందం

## జేకేసీ కళాశాలలో నాక్ బృందం పరిశీలన

**నవభారత్‌నగర్:** జేకేసీ కళాశాలలో నాక్ బృందం శుక్రవారం వివిధ విభాగాలతో పాటు జిమ్, అటానమస్‌లను పరిశీలించింది. వీటితో పాటు అనుబంధ విభాగాలను బృంద సభ్యులు సందర్శించారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర బృందాలతో విడివిడిగా మాట్లాడారు. బృంద ఛైర్మన్‌గా ఆచార్య ఎం.ఒ. కోషి, సమన్వయకర్తగా ఆచార్య భాస్కర్ ఎన్.జోషి, సభ్యులు ఆచార్య జీజర్ జీబనీశన్ వ్యవహరించారు. బృందం వెంట కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్, ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ పి.గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్.ఆర్.కె.ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## జేకేసీ కళాశాలలో నాక్ బృందం పరిశీలన



నాక్ బృందానికి ఎన్‌సీసీ కేడెట్ల స్వాగతం

**నవభారత్‌నగర్(గుంటూరు), న్యూస్‌టుడే:** గుంటూరులోని జేకేసీ కళాశాలలో నాక్ బృందం మూడు రోజుల సందర్శన గురువారం ప్రారంభమైంది. తొలుత ఎన్‌సీసీ కేడెట్ల గౌరవ వందనంతో కార్యక్రమం మొదలైంది. తర్వాత ప్రిన్సిపల్, ఐక్యూఏసీ, యాజమాన్యం తమ నివేదికను వివరించారు. అనంతరం వివిధ విభాగాలతో పాటు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో బృంద సభ్యులు సమావేశమయ్యారు. బృంద ఛైర్మన్‌గా ఆచార్య ఎం.ఒ.కోషీ, సమన్వయకర్తగా ఆచార్య భాస్కర్ ఎన్.జోషి, సభ్యులు ఆచార్య ఎం.జీజర్ జీబనీశన్ సభ్యులుగా వ్యవహరించారు. మిగతా విభాగాలను పరిశీలిస్తారని ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు తెలిపారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్, వైస్ ప్రిన్సిపల్ పి.గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్.ఆర్.కె.ప్రసాద్, తదితరులు ఉన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన